www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 250 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 29,శనివారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 250 | Rangareddy | Editor : Yela.Purushotham | 29 ,saturday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు

- అక్రమ రవాణా, నగదు ప్రవాహం, మద్యపాన పదార్థాల కదలికలపై దృఢ హెచ్చరిక
- జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తనిఖీలు చేపడుతున్న వనపర్తి సిఐ కృష్ణయ్య




వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ -28:(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) గోపాల్ పేట్ మండలం ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులను పూర్తిస్థాయిలో సజాగ్రత్త ప్రాంతాలుగా మార్చేందుకు వనపర్తి సీఐ పర్యవేక్షణలో గోపాల్‌పేట్ మండలం బుద్దారం గ్రామ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులో విస్తృత, కఠిన తనిఖీలు నిర్వహించారు. జిల్లా ప్రవేశ మార్గాల్లో ఏ విధమైన అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల రూపంలో సీఐ బృందం ప్రతి వాహనం, వ్యక్తిని జాగ్రత్తగా వేరిఫై చేస్తూ జీరో టాలరెన్స్ విధానంతో తనిఖీలు చేపట్టారు,ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఎస్పీ ఆదేశాలను కట్టుదిట్టంగా అమలు చేయడం మా బాధ్యత. ఎన్నికల సమయంలో జిల్లా సరిహద్దులు అత్యంత సున్నిత ప్రాంతాలు కావున, అక్రమ నగదు, మద్యం, ప్రలోభకర వస్తువుల రవాణా ప్రయత్నాలు ఏవైనా జరిగిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటాం. చెక్‌పోస్టుల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా నిరంతర నిఘాతో పనిచేయాలని స్పష్టంగా ఆదేశించాం. జిల్లాలో శాంతి-భద్రత కోసం ప్రతి వాహనం, ప్రతి కదలికను పూర్తిగా పరిశీలిస్తాం," అని సీఐ గారు హెచ్చరించారు.
ఈ తనిఖీ కార్యక్రమంలో గోపాల్ పేట్ ఎస్సై, నరేష్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నగరనిజం
# జిల్లా అనుబంధం

## - క్రీడాకారులుగా రాణించండి -
## సీపీఐ జిల్లా నేత పాలమాకుల జంగయ్య

- సీపీఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్స్
- సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా క్రికెట్ పోటీలు
- క్రికెట్ పోటీలను ప్రారంభించిన కమ్యూనిస్టు నేతలు పాలమాకుల జంగయ్య, పానుగంటి పర్వతాలు




రాజేంద్రనగర్,నవంబర్ 28..(నగరనిజం ప్రతినిధి):యువత క్రీడల్లో రాణించి జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. సమాజంలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోవాల్సిన యువత చెడు వ్యసనాలకు బానిసగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ పురుడు పోసుకొని వంద సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి ఎంపీఎస్ గ్రౌండ్ వేదికగా సీపీఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించారు. ఈ మేరకు సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తో పాటు పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు పాలుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన పాలమాకుల జంగయ్య.... యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. గెలుపు ఓటములను పక్కనపెట్టి జాతీయస్థాయిలో రాణించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేడు సమాజంలో అనేక సమస్యలు, ఎన్నో అన్యాయాలు అక్రమాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకోవాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చెడు వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పాలమాకుల జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని జంగయ్య అభిప్రాయపడ్డారు. మరోవైపు సీపీఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పాలుగంటి పర్వతాలును పాలమాకుల జంగయ్య అభినందించారు.

- టోర్నమెంట్స్ లో విజేతగా నిలిచిన డెక్కన్ క్రికెట్ అకాడమీ

సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్స్ మొదటి మ్యాచ్ లో పి ఎస్ కే 12 మరియు డెక్కన్ క్రికెట్ అకాడమీ జట్లు తలపడ్డాయి. ఈ పోటీలో డెక్కన్ క్రికెట్ అకాడమీ టీం విజేతగా నిలిచింది. విజయంలో కీలక భూమిక పోషించిన బ్యాట్స్మెన్ మీర్జాకు మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను పాలమాకుల జంగయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ నేత శ్రీధర్ యాదవ్, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి శివకుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యార క్రాంతి కుమార్, విద్యార్థి సంఘం నేతలు శివ, గిలకరాజు, నరేష్ నాయక్, చందు, రాజు గౌడ్, ప్రవీణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తీగపూర్ గ్రామ సర్పంచ్ కి నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జయప్రద జగన్మోహన్ రెడ్డి,



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని తీగాపూర్ గ్రామ సర్పంచ్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థి జయప్రద జగన్మోహన్ రెడ్డి, మల్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సహకారంతో బిఆర్ఎస్ పార్టీ నాపై నమ్మకంతో ఇచ్చినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా నేను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని నా యొక్క జీవితం ప్రజలకు సేవ చేయడానికి అంకితం చేస్తానని అన్నారు.

## పెద్దతూప్ర తాండ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన బీక్యా నాయక్

**గతంలో సర్పంచ్ గా పనిచేసిన గులాబీ నేత బీక్యా నాయక్**



నవంబర్ 28 నగర నిజం : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర తండా సర్పంచ్ స్థానానికి గులాబీ నేతబీక్యా నాయక్ నామినేషన్ వేసారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉన్న బీక్యా నాయక్ మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పెద్దతూప్ర తాండ సర్పంచ్ స్థానాన్ని ఎస్టీ జనరల్ గా ప్రకటించడంతో బీక్యా నాయక్ శుక్రవారంనాడు తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం నాడు నామినేషన్ దాఖలు చివరి రోజు కావడంతో పార్టీ నేతలు కార్యకర్తలు సమక్షంలో మరో నామినేషన్ వేస్తానని ఆయన వెల్లడించారు.

## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలి..


- అప్పుడే గోవధ ఆగిపోతుంది.. పశుసంపద పెరుగుతుంది
- రైతు సంక్షేమ సేవా సంఘం అద్యక్షులు కొమ్ము ప్రేంసాగర్ యాదవ్



హైదరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ ) ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని అప్పుడే గోవధ ఆగిపోతుంది.. పశుసంపద పెరుగుతుందని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అద్యక్షులు కొమ్ము ప్రేంసాగర్ యాదవ్ అన్నారు. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలన్న డిమాండ్ తో భారత ప్రధాని నరేంద్ర మోడీ కి లక్ష పోస్టు కార్డులతో లక్ష సంతకాలతో ఉద్యమాన్ని చేపట్టాస్ బోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూమండలంలో ఆవు పవిత్రమైన మరియు ప్రజలకు ఉపయోగపడే జీవి ఏదైనా ఉందంటే అది ఆవు మాత్రమే అలాంటి ఆవులను ఈరోజు చాలామంది తెలియక గోవధ చేయడం వలన ఎన్నో అనర్థాలు సంభవిస్తున్నాయి కాబట్టి ఆవులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది ఆవులను కాపాడాలని ఉద్దేశ్యముతో ఆవును జాతీయ జంతువుగా వెంటనే ప్రకటించాలని అప్పుడే గోవద ఆగుతుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ కి లక్ష మందితో లక్ష పోస్టు కార్డులు మరియు లక్ష మందితో సంతకాలు సేకరించి ఒకే రోజు వారికి అందేలా పంపించటానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ మంచి కార్యక్రమానికి ఇరు రాష్ట్రాల ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.ఆవులు ప్రతి సంవత్సరం లక్షలాదిగా గోవధకు భలవుటం బాధాకరం కాబట్టి మన గోమాతను కాపాడుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఆవులతో బహు ప్రయోజనాలు ప్రజలకు ఉన్నవని ఆవు పకృతిపై ఉంటే ప్రజలు పకృతి బాగుంటది. అందరూ ఆరోగ్యవంతులుగా ఉంటారు కాబట్టి భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆవును కాపాడుదాం గోమాత బాగుంటే భూమాత కూడా బాగుంటదని, ఈ కార్యక్రమానికి గో ప్రేమికులు ఎవరైనా ఉంటే మాతో సహకరించాలని,అందుకు సలహాలు చూచనలు ఇవ్వాలని ప్రేంసాగర్ యాదవ్ కోరారు. వివరాకలకు మా ఫోన్ నెంబర్. 9291463969. సంప్రదించాలని కోరారు.

## నిస్వార్థంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి

- సింగాటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ములుగు మల్లేశం



గజ్వేల్ మండలం, నవంబర్ ,28,(నగర నిజం): సింగాటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దాచారం క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేసిన ములుగు మల్లేశం వారితోపాటు ఆరుగురు వార్డు మెంబర్లు మన్నె రవి, లింగ గౌడ్, అందోల్ నరసింహులు, శ్రీకాంత్ రెడ్డి,పూదరి స్రవంతి, తాటికొండ గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగాటం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని ప్రజలు సహకరించి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు టి బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు టి రామచంద్ర రెడ్డి, టి కృష్ణారెడ్డి, టి సంజీవరెడ్డి, వై వెంకటేశం, సిహెచ్ శ్రీకాంత్, సిహెచ్ స్వామి, ఎం వెంకటేశం, ఎం నాగార్జున, టి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతరావు పల్లి సర్పంచ్ అభ్యర్థిగా సులోచన మల్లేశం నామినేషన్ దాఖలు



గజ్వేల్ మండలం, నవంబర్, 28,(నగర నిజం): అనంతరావుపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దామనమైన సులోచన మల్లేశం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతరావుపల్లి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని మమ్మల్ని ఆశీర్వదించి మాకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని ఆశిస్తూ, అందరితో కలుపుకుని ముందుకు సాగుతూ ముఖ్యంగా విద్య ఉపాధి వైద్యం మీద దృష్టి సారించి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి నా వంతు కృషి చేస్తామని మమ్మల్ని ఆశీర్వదించాలని గ్రామస్తులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సింగాటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వంజరి రాజు



**గజ్వేల్ మండలం, నవంబర్ ,28,(నగర నిజం): సింగాటం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దాచారం క్లస్టర్ లో నామినేషన్ దాఖలు చేసిన వంజరి రాజు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగాటం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని ప్రజలు సహకరించి మీ అమూల్యమైన ఓటు మాకు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు వారితో పాటు మన్నె శేఖర్,స్వామి,బాలయ్య,ప్రవీణ్, శివ కుమార్,చంద్రం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.**

# భార్యను హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు

- **రూ 5000 రూపాయల జరిమానా**
- **జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం : వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2015 సంవత్సరంలో నిండు గర్భిణిని దారుణంగా హత్య చేసిన కేసులో వికారాబాద్ జిల్లా ప్రిన్సిపల్ మరియు సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ. 5,000/- జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శుక్రవారం నాడు వెల్లడించారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే, నిందితుడు అదనంగా ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని తెలియజేశారు.

**• ఇట్టి కేసు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:**

బండపల్లి గ్రామం, పెద్దేముల్ మండలం నివాసి అయిన గుండె పల్లి రవి తన భార్యకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు పుట్టినారు అని శారీరకంగా, మానసికంగా వేదింపులకు గురిచేసే వాడు. 2015 సంవత్సరంలో తన భార్య మళ్ళీ 8 నెలలతో కడుపుతో ఉండటంతో మళ్ళీ ఆడ పిల్లాకే జన్మనిస్తుందనే తన అమ్మ మాటలు విని అనుమానం పెంచుకొని ఎలాగైనా హతమార్చాలి అనే ఉద్దేశంతో 2015 సం"రంలో జనవరి 03 తేదీన భార్యను అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చడం జరిగింది.ఫిర్యాదు అందిన వెంటనే అప్పటి పెద్దేముల్ ఎస్ఐ క్రిష్ణ కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం కరణ్ కోట్ సిఐ సైదిరెడ్డి ఇట్టి కేసులో దర్యాప్తు చేసి కోర్ట్ నందు చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.ఈ కేసు దర్యాప్తులో పాలుపంచుకున్న అధికారులు, ఈ ప్రక్రియలో సహకరించిన ఇతర ముఖ్య అధికారులైన:మొదటి ఐ.ఓ. కె. కృష్ణ (అప్పటి పెద్దేముల్ ఎస్ఐ),రెండవ ఐ.ఓ. సిహెచ్. సైది రెడ్డి (అప్పటి తాండూర్ రూరల్ సర్కిల్ సీఐ),ప్రస్తుత తాండూర్ ఎస్డీపీఓ ఎన్. యాదయ్య,ప్రస్తుత తాండూర్ రూరల్ సీఐ సర్కిల్ ఎం. ప్రవీణ్ కుమార్ రెడ్డి,ప్రస్తుత పెద్దేముల్ పీఎస్ పి. శంకర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. సుధాకర్ రెడ్డి,సిడిఓ డి. సాయి రామకృష్ణ,మరియు లైజన్ ఆఫీసర్లు ఎస్. శ్రీనివాస్ (ఎస్ఐ), ఇ. చంద్ర శేఖర్ (ఏఎస్ఐ),వీరన్న రిటైర్ ఎస్.ఐ లకు ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- **బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
- **మంచాలలో బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ నాయకుడు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని, అందుకు కార్యకర్తలు నడుంబిగించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, నాయకులతో ముఖ్య సూచనలు పంచుకున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించే దిశగా చేపట్టవలసిన కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య, మాజీ ఎంపీపీ నర్మదా, యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా, పున్నం రాము, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డిఫాల్టర్ జాబితాలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి బకాయి ఉన్న సీఎంఆర్ తో పెనాల్టీ చెల్లిస్తే కొత్త ధాన్యం పొందవచ్చని



- **రైస్ మిల్లర్లతో సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ సూచించారు.**



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 28 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి జిల్లా శుక్రవారం నాడు అదనపు కలెక్టర్ తన చాంబర్లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ధాన్యం తీసుకొని తిరిగి సీఎంఆర్ రూపంలో బియ్యం సకాలంలో సమర్పించకుండా డిఫాల్ట్ జాబితాలో పడిన రైస్ మిల్లర్లు బకాయి ఉన్న సీఎంఆర్ తో పాటు పెనాల్టీ చెల్లిస్తే కొత్త ధాన్యం పొందవచ్చని సూచించారు. వంద శాతం సీఎంఆర్ తో పాటు, 25 శాతం, 12 శాతం పెనాల్టీ చెల్లిస్తే కొత్తగా ధాన్యం పొందడానికి అర్హత సాధించగలరని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని డిఫాల్ట్ జాబితాలో ఉన్న మిల్లర్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఇప్పుడు కూడా అవకాశాన్ని వినియోగించుకోకుండా ఉన్నట్లయితే మిల్లులను నిబంధనల ప్రకారం జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ రఘు జన్మదిన వేడుకలు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో రాఘవేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

- **షాద్ నగర్ దేవి గ్రాండ్ హెూటల్లో వేడుకలకు హాజరైన జర్నలిస్టులు**









షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం: షాద్ నగర్ డివిజన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ (రఘు) జన్మదిన వేడుకలు పట్టణంలోని హెూటల్ దేవి గ్రాండ్ లో ఘనంగా జరిగాయి. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా కెపి, లక్కాకుల రమేష్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక మీడియా ప్రతినిధులు పలువురు ఈ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. రాఘవేందర్ గౌడ్ కేక్ కట్ చేసి పూలమాలలతో శాలువాలతో తోటి జర్నలిస్టు ఘనంగా సత్కరించారు. జర్నలిస్టుల వృత్తిలో ఆనందాలను జర్నలిస్టుల మధ్య పంచుకోవడం ఐక్యతకు ప్రతీక అని భావించాలని పలువురు జర్నలిస్టులు తెలిపారు. మీడియా సమాజ హృదయ స్పందనలుగా పని చేస్తుందని, అలాంటి వృత్తిలో ఉన్నవారు పరస్పర సహకారం, పరిరక్షణ, అభిమానం చూపించుకునే సంస్కృతి పెంపొందించే బాధ్యత మనందరిది అని జర్నలిస్ట్ కెపి పేర్కొన్నారు. జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టుల శ్రమను అర్థం చేసుకొగలరు. మన బలం మన ఐక్యత అని ఖాజాపాషా అన్నారు. మరో సీనియర్ పాత్రికేయుడు లక్కాకుల రమేష్ కుమార్ మాట్లాడుతూ...మీడియా వృత్తి ఎక్కడైతే కష్టాలు ఎక్కువగా ఉంటాయో, అక్కడే సంఘబలం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పీడనలు, ఒత్తిడులు ఎదురైనా, సత్యం కోసం పనిచేసే విలువను కాపాడుకునే ధైర్యం జర్నలిస్టులకు ఐక్యత నుంచే వస్తుందని ఆయన అన్నారు.యువ జర్నలిస్టులకు మార్గనిర్దేశం చేసే విధంగా, పెద్దలు ముందుండే సంస్కృతి కొనసాగాలని సూచించారు.రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... తనపై చూపిన ప్రేమ, గౌరవం తాను ఎప్పటికీ మరవబోనని తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం, స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలిసి ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్ట ఖాజా పాషా (కెపి) , జిల్లా నాయకులు లక్కాకుల రమేష్, నర్సింహారెడ్డి, మన్సూర్ అలీ ఖాన్, శ్రీశైలం, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, జర్నలిస్టులు రాకేష్, శ్రీనివాస్, ఖాజ సోహెల్, ఎస్.బి బాలు, భైరమోని మహేష్, జగన్, విష్ణు, మల్లేష్, రియాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్, కృష్ణ, దిర్శినం శంకర్, ఆవుల రమేష్, సికే శేఖర్, బూర్గుల రమేష్, షకీల్, రామ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిజిపి ఆంక్షలు విధించడం సరికాదు

- **తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్యకి వినతిపత్రం అందజేసిన అయ్యప్ప భక్తులు, హిందూ సంఘాల ప్రతినిధులు**



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28::: తెలంగాణ రాష్ట్రంలోని పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారణ స్వాములకు యూనిఫామ్ ధరించాలని, అయ్యప్ప భక్తుల మనోభావాలు దెబ్బతినేలా విధించిన ఆంక్షలు రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం తాండూరు శ్రీ అయ్యప్ప మాల ధారణ స్వాములు , హిందు బందువులందరూ కలసి తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్యకి వినతిపత్రాన్ని అందజేసారు.రాష్ట్ర డిజిపి ఆంక్షలు విధించడం సరికాదని స్వాములు, నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, హిందు సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# యాలాల మండలంలో..రెండవ రోజు 27 సర్పంచ్లు,

- **25వార్డ్ మెంబర్లు నామినేషన్స్ వేసిన అభ్యర్థులు**





**నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28::వికారాబాద్ జిల్లా యాలాల మండల పరిధిలో శుక్రవారం రెండవ రోజు 27 సర్పంచులు, 25 వార్డ్ మెంబర్లు నామినేషన్స్ వేయడం జరిగిందని ఎంపీడీఓ నాగసాయి శ్రీనిజ తెలిపారు. శుక్రవారం అష్టమి కావడంతో యాలాల మండల పరిధిలోని కొన్ని కేంద్రాలలో అభ్యర్దులు నామినేషన్ వేసేందుకు ముందుకు రాలేదు. మరికొన్ని కేంద్రాలలో సర్పంచుకు, వార్డ్ సభ్యులు నామినేషన్లు వేశారు.శనివారం నామిన్టేషన్ వేసేందుకు చివరి రోజు కావడంతో మండల వ్యాప్తంగా సర్పంచ్, వార్డ్ సభ్యులకు దరఖాస్తులు అత్యధికంగా రానున్నాయి. అదేవిదంగా మండల పరిదిలోని క్లస్టర్ల కేంద్రాల వద్ద పోలీసు బందోబస్త్ నిర్వహించారు.**





# బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవబోతున్నారు..



- హామీలు అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారు..
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవబోతున్నారని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజు తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీలో సంగెం కాలాన్ సర్పంచ్ అభ్యర్థిగా కామిని మీనాక్షి అనిల్ నామినేషన్ దాఖలు చేశారు..ఈ కార్యక్రమానికి పైలెట్ రోహిత్ రెడ్డి హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారికి సమర్పించారు.420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పబోతున్నారు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, రాజప్ప గౌడ్, శకుంతలా, షబ్బీర్, వేణుగౌడ్, రత్నాకర్, సునీల్, ప్రశాంత్ పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు- 2025,

- రెండవ రోజు నామినేషన్ల వివరాలు
- సర్పంచ్ స్థానాలు152
- వార్డు సభ్యులు 186 నామినేషన్ స్వీకరణ
- అల్లదుర్గ్ 14 సర్పంచ్,11 వార్డు సభ్యులు
- హవేలీఘనాపూర్ 49 సర్పంచ్,65 వార్డు సభ్యులు
- పాపన్నపేట్ 25 సర్పంచ్,22 వార్డు సభ్యులు
- రేగోడు 18 సర్పంచ్,11 వార్డు సభ్యులు



మెదక్ బ్యూరో: నగర నిజం: జిల్లాలినవంబర్ 28,శుక్రవారంశంకరం పేట్ (ఏ) సర్పంచ్ 17, 40 వార్డు సభ్యులు టేక్మాల్ 29 సర్పంచ్,37 వార్డు సభ్యులకు మొత్తంగా ఈ రోజు సర్పంచ్ స్థానాలకు 152 వార్డ్ మెంబర్లకు 186 నామినేషన్లు వేయడం జరిగిందనీ జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నర్సాపూర్ బ్రిడ్జ్ వద్ద దొంగ అరెస్ట్

## చోరీ చేసిన బంగారం-వెండి-నగదు స్వాధీనం

## వివరాలు వెల్లడించిన తూప్రాన్ సీఐ రంగకృష్ణ





తూప్రాన్, 28 నవంబర్, (నగర నిజం):నర్సాపూర్ బ్రిడ్జ్ వద్ద వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా పారిపోయిన వ్యక్తిని వెంటాడి పట్టుకున్న తూప్రాన్ పోలీసులు విచారణలో దొంగతనం కేసును వెలికి తీశారు. నర్సాపూర్ మండలం చింతకుంటకు చెందిన కట్ట నవీన్ (26) చింతల్ గణేశ్ నగర్ ప్రాంతంలో నివసిస్తూ గృహాలలో రంగు వేసే పనులు చేస్తాడని విచారణలో బయటపడింది. నవంబర్ 25 రాత్రి తూప్రాన్ లోని ఒక భవనంలో దొంగతనం చేసినట్లు అతడు ఒప్పుకున్నాడని సీఐ రంగకృష్ణ పేర్కొన్నారు.పోలీసులు స్వాధీనం చేసిన వస్తువులు: 7 తులాల బంగారు ఆభరణాలు 37 తులాల వెండి ఆభరణాలు రెండు గడియారాలు రూపాయలు 2,20,000 నగదు ఈ మొత్తం ఆస్తిని పంచుల సమక్షంలో స్వాధీనం చేసి, నవీన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు తూప్రాన్ సీఐ రంగకృష్ణ వెల్లడించారు.

# ఆదమరిస్తే ప్రమాదం తప్పదు



మహేశ్వరం, నవంబర్ 28, (నగరనిజం) :డ్రైనేజీ మెయిన్ వాల్ ప్రజలకు ప్రమాదకరంగా మారింది కందుకూరు మండల పరిధిలోని నేదునూరు గ్రామంలోని 8 వ వార్డులో ఎల్లమ్మ గుడి దగ్గర రెండు నెలలుగా డ్రైనేజీ మెయిన్ వాల్ కుంగి రాత్రి సమయంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది పొరపాటున ఏదైనా వెహికల్ దాని పైనుంచి వెళ్తే మొత్తం కుంగిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో స్థానికులు ప్రమాదాన్ని గ్రహించడానికి రాళ్ళను ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో వృద్ధులకు ప్రమాదకరంగా మారింది కావున గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే మెయిన్ వాల్ ను సరిచేసి ప్రమాదాలు జరగకుండా నివారించలాని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కందనెల్లి తండా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాథోడ్ ఆనంద్ నాయక్



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28:వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల్ కందనెల్లి తండా సర్పంచ్ అభ్యర్థిగా రాథోడ్ ఆనంద్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం రెండవ రోజు కందనెల్లి నామినేషన్ క్లస్టర్ లో సర్పంచి అభ్యర్థిగా కందనెల్లి తండా కు చెందిన రాథోడ్ ఆనంద్ నాయక్ తనఅనుచరులతో కలిసినామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు తెలిపారు.గ్రామ ప్రజల అభిమతం మేరకు గ్రామన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తాను నామినేషన్ దాఖలు చేసినందుకు తన ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నానని నాయక్ తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పద్మా, రతన్ సింగ్, బొజ్జా నాయక్, గోపాల్, రాంశెట్టి నాందేవ్ నితీష్ నాయక్ కే లక్ష్మణ్, గోబ్ర్యా, మహేష్ లోక్యా నాయక్, అశోక్, హనుమంతు కరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ యువకుడికి మాస్టర్ డిగ్రీ



- ఎండీ ఫిజీసియాన్ గా పిప్పోజీ లోకేష్ చంద్ర

రాయికల్ నవంబర్ 28 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ, ఆర్ఎంపీ వైద్యులు పిప్పోజీ మహేందర్ బాబు తనయుడు పిప్పోజి లోకేష్ చంద్ర వైద్య విభాగం లో మాస్టర్ డిగ్రీ పట్టా సాధించాడు.సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోడిసెంబర్ 1 నుంచి ఎండి పిజీసియాన్ విధులు నిర్వర్తించనున్నారు. డాక్టర్ లోకేష్ చంద్ర రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు,హైదరాబాదులోని నారాయణ కళాశాలలో ఇంటర్ విద్య...,ఆ తర్వాత మెడిసిటీ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి చదువు పూర్తి చేసి...అదే కళాశాల నుండి మాస్టర్ డిగ్రీ ఎండి ఫిజీషియన్ గా పట్టా సాధించాడు.కాగా రాయికల్ పట్టణం నుండి వైద్య విభాగంలో మాస్టర్ డిగ్రీ సాధించినందుకు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు,గ్రామీణ వైద్యులు డా.లోకేష్ చంద్రను అభినందించారు.

# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల రాష్ట్రపతి నిలయం సందర్శన




కూకట్పల్లి నవంబర్ 28,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బొల్లారం పరిధిలోని భారత రాష్ట్రపతి నిలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులు ఫీల్డ్ వర్క్ లో భాగంగా సందర్శించారు. అధ్యాపకురాలు డా.షేక్ హసీనా,జూనియర్ అసిస్టెంట్ ఈ.లత ఆధ్వర్యంలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న జర్నలిజం విద్యార్థినీ,విద్యార్థులు రాష్ట్రపతి నిలయంతో పాటు సముదాయంలోని ఇతర భవనాలు, కిచెన్ టన్నెల్, ఆర్ట్ గ్యాలరీ, ఆడిటోరియం,వివిధ రాష్ట్రాలకు చెందినటువంటి కళాకారుల ప్రదర్శన లు తిలకించారు., శిల్పకళ,నృత్య కళ,హస్తకళ,చిత్రకళలు, ఫోటో గ్యాలరీ, వస్తు ప్రదర్శనశాల, కేంద్ర సాహిత్య అకాడమీ పుస్తక ప్రదర్శన, ఇన్క్రెడిబుల్ ఇండియా టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రూపొందించిన 3డి వి ఎఫ్ ఎక్స్ మూవీ, పురాతన చేదా బావి, పచ్చని గార్డెన్స్, కొబ్బరి తోటలు, హెర్బల్ ప్లాంట్స్,తో పాటు సాంప్రదాయ సంస్కృతిక కళలు మరియు 1999 నుండి 2015 వరకు రాష్ట్రపతి ఉపయోగించిన కారు,బగ్గి,వివిధ రాష్ట్రాలకు చెందినటువంటి ప్రాంతీయ ఆహార పదార్థాల స్టాల్స్ పరిశీలిఃచారు.కేంద్ర బలగాల బందోబస్తులో తెలంగాణ రాష్ట్ర పోలీస్ సహకారంతో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండటం గమనార్హం.సందర్శకులతో వివిధ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలలోని విద్యార్థిని,విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో సందర్శించారు. నవంబర్ 28 శుక్రవారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దాదాపు 26 వేల మంది సందర్శకులు ఒక్క రోజులోనే సందర్శించారు. ఈ సందర్భంగా జర్నలిజం విద్యార్థులు ఈ అవకాశాన్ని కల్పించినటువంటి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్.వెల్దండ నిత్యానందరావు,రిజిస్ట్రార్ డాక్టర్. కోట్ల హనుమంతరావు,హెచ్ఓడి పద్మప్రియకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# సిద్దన్నమడుగు

## తండాలో ఏకగ్రీవం..!

- రెండున్నర ఏళ్ల చొప్పున సర్పంచ్ గా, ఉప సర్పంచ్ గా బాధ్యతలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలం సిద్దన్నమడుగు తండాఐకమత్యమే మహాబలం అని నిరూపించింది.సాధారణంగా ఎన్నికలంటే పోటీ, విమర్శలు, ప్రలోభాలు కనిపించే చోట ఈ తండా గ్రామస్థులు మాత్రం అభివృద్ధికి కొత్త నిర్వచనం చెప్పారు. గ్రామపెద్దల సమక్షంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.సిద్దన్నమడుగు తండా ఏకగ్రీవానికి అత్యంత ఆకర్షణీయమైన అంశం ఇద్దరు ప్రధాన నాయకుల మధ్య కుదిరిన అరుదైన ఒప్పందంసర్పంచ్‌గా: విజయ్ రాథోడ్ ఉపసర్పంచ్‌గా: హీరాసింగ్ చవాన్ఇద్దరూ కేవలం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మాత్రమే కాదు, తలా రెండున్నర సంవత్సరాలు సర్పంచ్‌గా, ఉపసర్పంచ్‌గా బాధ్యతలు పంచుకునేందుకు ఒకరితో ఒకరుఒప్పందం చేసుకున్నారు. మొదట సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత, మధ్యలో ఉపసర్పంచ్‌గా మారతారు.ఈ విధంగా పదవీ కాలాన్ని సమానంగా పంచుకోవడం వెనుక కేవలం గ్రామ అభివృద్ధి అనే ఏకైక లక్ష్యం ఉంది.తండా పెద్దల మాటల్లోమాది వెనకబడిన ప్రాంతం. ఎన్నికల పేరుతో విడిపోవడం, గొడవలు పడటం కంటే ఐకమత్యంగా ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ నిర్ణయం తీసుకున్నాము.ఈ ఏకగ్రీవంతో వచ్చే ప్రోత్సాహకాలతో పాటు, ప్రభుత్వం కూడా మా తండా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి," అని గ్రామపెద్దలు విజ్ఞప్తి చేశారు.సిద్దన్నమడుగు తండా గ్రామ అభివృద్ధి కోసం తీసుకున్నఈ వినూత్న, సాహసోపేత నిర్ణయం చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది.ప్రభుత్వం ఈ తండా ఏకగ్రీవానికి తగిన గుర్తింపు, నిధులు కేటాయించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# పాల్మాకుల్ పంచాయతీ స్థానాన్ని కైవసం చేసుకుంటాం - కాంగ్రెస్ నేత కట్కూరి కోటేశ్వర్ గౌడ్

- పాల్మాకుల్ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన కోటేశ్వర్ గౌడ్



రాజేంద్రనగర్,నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి):ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాల్మాకుల్ గ్రామపంచాయతీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆ పార్టీ శంషాబాద్ మండల ఉపాధ్యక్షుడు, సర్పంచ్ అభ్యర్థి కట్కూరి కోటేశ్వర్ గౌడ్ విశ్వాసం ప్రకటించారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్కు పట్టం కట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కట్కూరి కోటేశ్వర్ గౌడ్ శుక్రవారం నాడు మండలం లోని పాల్మాకుల్ సర్పంచ్ స్థానానికి తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. శనివారం నాడు నామినేషన్ల ముగింపు ఘట్టాన్ని పురస్కరించుకొని పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో మరో విడత నామినేషన్ దాఖలు చేయనున్నట్లు కోటేశ్వర్ గౌడ్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఆశీర్వాదంతో తాను సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం ఏర్పడిందని, ఇందుకు ఇటీవలి జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలే ఒక చక్కని నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుగా పోటీ చేస్తున్న వారు ఖచ్చితంగా విజయం సాధించడం ఖాయమని కోటేశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. పాల్మాకుల్ ప్రజల మద్దతు తనకే ఉంటుందని ఆయన విశ్వాసం ప్రకటించారు.

# కొర్విచేడ్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యువ నాయకుడు యం.శ్రీనివాస్



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28::: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కోర్విచేడ్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నా యువ నాయకుడుయం శ్రీనివాస్.గత 11 సంవత్సరాల ప్రజా జీవితంలో మచ్చలేని యువ నాయకుడు నిరంతరం ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా తోచిన సహాయం చేయడంలో ముందున్న యువకుడిగా ప్రజల మన్నలను పొంది, సమస్య ఉందంటే తనదుగా భావించి న్యాయం జరిగే వరకు పోరాడే యువకుడిగా, 11 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏ రోజు కూడా పదవులకు డబ్బుకు ఆశించకుండా ప్రజల పక్షాన పనిచేస్తున్న యువకునిగా 2019లో బషీరాబాద్ జడ్పిటిసిగా పోటీచేసి ఓటమి చెందారు.జడ్పిటిసిగా ఓడిపోయిన గాని వెనకడుగు వేయకుండా ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తిగా తనకు తోచిన సేవలు సొంత డబ్బులతో ఎన్నో కార్యక్రమాలు చేసిన నాయకునిగా రాజకీయ జీవితంలో ఎన్నో అవకాశాలు వచ్చిన వదులుకొని ఈరోజు సర్పంచుగా పోటీ చేయడానికి ఎన్నో సమస్యలు గ్రామంలో చూసి ఇంతవరకు గ్రామంలో నేను, నాతో పాటు గ్రామ ప్రజలు ఎలా ఇబ్బందులకు గురయ్యారు అన్ని గమనించి గ్రామ అభివృద్ధె లక్ష్యంగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ అంటే ఏందో చూపించాలే అనేదిగాగ్రామంలో ఉన్న సమస్యలను మరికొన్ని చెయ్యబోయే పనులను మీ ముందు ఉంచ బోతున్నాను. గ్రామ యువకులు, అన్నలు, అక్కలు డబ్బుకు మందుకు లోను కాకుండా మీ ఓటును మంచి ఆలోచనతో పనిచేసే వ్యక్తిగా నన్ను గుర్తించి సహకరిస్తారని పూర్తిగా నమ్ముతున్నాను.

# తొండుపల్లిలో కాంగ్రెస్ సీనియర్ నేత పారేపల్లి నరసింహ గౌడ్ మృతి




- **ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన కాంగ్రెస్ నేత పారేపల్లి నరసింహ గౌడ్**
- **నరసింహ గౌడ్ మృతి పట్ల పలువురు నేతల సంతాపం**

రాజేంద్రనగర్,నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, గౌడ సంఘం నేత పారేపల్లి నరసింహ గౌడ్ మృతి చెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి పాలైన నరసింహ గౌడ్.... ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు మృతి చెందాడు. తొండుపల్లి గ్రామానికి చెందిన పారేపల్లి నరసింహ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నేతగానే కాకుండా గౌడ సంఘం నేతగా అందరికీ సుపరిచితుడు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు గద్వాల మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు అనుచరుడిగా పారేపల్లి నరసింహ గౌడ్ కు పేరుంది. అయితే గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పారేపల్లి నరసింహ గౌడ్.... పది రోజుల క్రితం అనుకోకుండా తొండుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కుటుంబ ఆయనను శంషాబాద్ లోని లిమ్స్ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అయితే పరిస్థితి విషమించడంతో లిమ్స్ ఆస్పత్రి వైద్యుల సలహా మేరకు ఆయనను హైదరాబాద్ కు తరలించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం పారేపల్లి నరసింహ గౌడ్ కన్నుమూశారు. నరసింహ గౌడ్ మృతితో ఆయన కుటుంబంతో పాటు గౌడ సంఘంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి.

- **నరసింహ గౌడ్ కు వివిధ పార్టీల నేతల సంతాపం**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత పారేపల్లి నరసింహ గౌడ్ ఆకస్మిక మరణం పట్ల వివిధ పార్టీలకు చెందిన నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నరసింహ గౌడ్ మృతి పట్ల శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, కొడిగంటి చంద్రారెడ్డి, గొల్లపల్లి మాజీ సర్పంచ్ చిట్టి సిద్దులు, గొల్లపల్లి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్, గొల్లపల్లి గౌడ సంఘం నేత కొండా గణేష్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నేతలు కళ్లెం నరసింహా గౌడ్,బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్, తొండుపల్లి మాజీ కౌన్సిలర్లు పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్, కొండా ప్రవీణ్ గౌడ్, ఊటుపల్లి మాజీ సర్పంచ్ కొండ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు రాచమల్ల అంజయ్య (మాజీ సర్పంచ్), రాచమల్ల సురేష్,టీడీపీ నేత కారింగుల నందు గౌడ్ తదితర నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ప్రేమ్ రాజ్ ఇంటికి కన్నం వేస్తున్న దొంగలు





**ఇంటి తాళాలు పగలగొట్టి 5 తులాల బంగారం, 2 లక్షల నగదు తోపాటు వెండి ఆభరణాలు చోరీ**

**ఇటీవల మాడుగుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు**

**ఇంట్లో ఎవరూ లేకపోవడంతో అర్ధరాత్రి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డ దుండగులు**

**రంగంలోకి దిగి క్లూస్ టీం ద్వారా ఆధారాలు స్వీకరించిన పోలీసులు**

రాజేంద్రనగర్,నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్ ఇంటికి కన్నం వేశారు దొంగలు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అర్ధరాత్రి వేళ తాళాలు విరగొట్టి ఇంట్లో ప్రవేశించిన దొంగలు పక్కా ప్రణాళికతో చోరీకి పాల్పడ్డారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని మాడుగుల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దొంగలు తమ చేతికి పని చెప్పారు. శంషాబాద్ లోని సిద్ధప్ప రోడ్డు లో నివసించే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ దంపతులు పది రోజుల క్రితం మాడుగుల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం డాక్టర్ ప్రేమ్ రాజ్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆయన సతీమణి శంషాబాద్ లోని మరో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో గడిచిన 10 రోజులుగా డాక్టర్ ప్రేమ్ రాజ్ ఇంటికి తాళాలు వేశారు. ఈ విషయాన్ని గమనించిన దొంగలు ఇంట్లో ఎవరూ లేరని గుర్తించి పక్కా ప్రణాళికతో చోరీకి పాల్పడ్డారు. గురువారం అర్ధరాత్రి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి అల్మారాలో దాచిన రెండు లక్షల నగదు, 5 తులాల బంగారం తో పాటు వెండి నగలను దోచుకొని పారిపోయారు. చోరీకి పాల్పడ్డ దొంగలు తాపీగా ఇంట్లో ఉన్న వస్తువులన్నింటినీ పరిశీలించారు. అయితే తెల్లవారుజామున 4:30 కి ఇంటికి వచ్చిన పనిమనిషి ఇంటి తలుపు తెరిచి ఉండడం, తాళాలు విరగొట్టి ఉండడం చూసి ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన శంషాబాద్ క్రైమ్ పోలీసులు.... క్లూస్ టీం ను రప్పించి ఆధారాలు సేకరించారు. అయితే చోరీకి పాల్పడ్డ నిందితులు అన్ని తెలిసినవారై ఉంటారని డాక్టర్ ప్రేమ్ రాజ్ కూతురు సుష్మ పోలీసుల ముందు అనుమానం వ్యక్తం చేశారు. తమ తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో ఇద్దరు ఆసుపత్రిలో ఉండడం, గడిచిన 10 రోజులుగా ఇంటికి తాళం వేసి ఉన్న నేపథ్యంలో అన్నీ తెలిసిన వారే ఈ చోరీకి పాల్పడి ఉంటారని ఆమె పోలీసుల ముందు అనుమానం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో డాక్టర్ ప్రేమ్ రాజ్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.








# పెద్దతూప్ర సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన బీజేపీ నేత చిటికెల పద్మమ్మ



**సిట్టింగ్ సర్పంచ్ వెంకటయ్యతో కలిసి నామినేషన్ దాఖలు చేసిన చిటికెల పద్మ**

**రేపు అట్టహాసంగా మరో సెట్ నామినేషన్ దాఖలు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న పద్మ**

రాజేంద్రనగర్,నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతూప్ర గ్రామ సర్పంచ్ స్థానానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు చిటికెల పద్మ వెంకటయ్య నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ పదవిని ఈసారి బీసీ మహిళకు కేటాయించడంతో ప్రస్తుత సిట్టింగ్ సర్పంచ్, శంషాబాద్ మండల్ బీజేపీ మాజీ అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య సతీమణి చిటికెల పద్మ శుక్రవారం నాడు సాదాసీదాగా తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. పద్మ నామినేషన్ కార్యక్రమానికి గ్రామానికి చెందిన మహిళలు భారీగా తరలివచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్దతూప్ర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత ఆ పార్టీ శంషాబాద్ మండల్ మాజీ అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ప్రస్తుతం సిట్టింగ్ సర్పంచ్ గా కొనసాగుతున్నారు. అయితే ప్రస్తుతం సర్పంచ్ పదవిని బీసీ మహిళలకు రిజర్వ్ చేయడంతో చిటికెల వెంకటయ్య తన సతీమణి చిటికెల పద్మను సర్పంచ్ పదవికి బరిలో దింపారు. శనివారం నామినేషన్ల దాఖలకు చివరి తేదీ కావడంతో శుక్రవారం నాడు ఆమె తొలి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు సిట్టింగ్ సర్పంచ్ అయిన తన భర్త చిటికెల వెంకటయ్యతో కలిసి పెద్దతూప్ర గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ 5 లో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. మరోవైపు శనివారం చివరి రోజున మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చిటికెల పద్మమ్మ వెంకటయ్య వెల్లడించారు. గడిచిన ఏళ్లుగా సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం తాను అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చిటికెల వెంకటయ్య గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎన్నికల్లో తన సతీమణి చిటికెల పద్మను సర్పంచ్ గా గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE